షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
ప్రకాశం



# బాలినేని, ఆయన కొడుకు, కోడలపై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి

కేసులతో సంబంధం లేని 62 మందిపై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తారు
కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు టీడీపీ అండదండగా ఉంటుంది
వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి లెక్కలు తేలుస్తాం
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 1)
రిమ్స్ ఘటనలో బాలినేని శ్రీనివాసులరెడ్డి చెప్పిన వారిపై రౌడీ షీట్ ఎలా ఓపెన్ చేస్తారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ (తరువాయి 4లో...)

# కౌంటింగ్ కేంద్రాన్నిసందర్శించిన కలెక్టర్, ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 1)
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఇంజనీరింగ్ కాలేజీని శనివారం సందర్శించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఈ కాలేజీలో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో వీటికి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంగణంలోకి ప్రవేసించే అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది, అధికారులకు నిర్దిష్టంగా పార్కింగ్ స్థలాలు కేటాయించడంతోపాటు వారికి ఈ విషయాలు తెలియజేసేలా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని ఎస్పీకి ఆయన చెప్పారు. ప్రాంగణంలో తిరుగకుండా వీరికి కేటాయించిన గదులలోకే వెళ్లేందుకు ప్రత్యేకంగా బ్యారీకేడ్లు, సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములకు వేసిన సీలును, కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేస్తున్న తీరును కూడా కలెక్టర్ పరిశీలించారు. రౌండ్ల వారీగా ఫలితాలకు సంబంధించిన రిపోర్ట్ లు తయారుచేసి ఎలక్షన్ కమిషన్కు మరియు మీడియాకు పంపించాల్సి ఉన్నందున హైస్పీడ్ ఇంటర్నెట్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. (తరువాయి 4లో...)

# ఆనం వైపే ఆత్మకూరు..!

రెండు దశాబ్దాల అనంతరం..ఆత్మకూరులో ఎగరనున్న టిడిపి జెండా
ఓటర్ల మొగ్గు ఎటువైపు ?
కలిసి వచ్చిన ఆనం అభివృద్ధి మంత్రం
బాసటగా నిలిచిన కొమ్మి, బొల్లినేని వర్గీయులు
వరంగా మారిన మేకపాటి వర్గ పోరు
వైసీపీ కోటలకు బీటలు
1983లో తండ్రి 2024లో తనయుడు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 1)
ఆత్మకూరు నియోజకవర్గంలో రెండు దశాబ్దాల అనంతరం తెలుగుదేశం జెండా ఎగురనున్నదంటూ పలువురు రాజకీయ పరిశీలకులు చర్చించుకుంటున్నారు. ఇందుకు గల కారణాలు అన్వేషిస్తే బోలెడు ఉన్నాయి. ఆత్మకూరు నియోజకవర్గం 2014 నుంచి వైసీపీకి కంచుకోటగా ఉండేది. 2014, 2019లో మేకపాటి గౌతమ్ రెడ్డి వైసిపి పార్టీ తరపున విజయం సాధించారు. ఆయన అకాల మృతితో ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్ రెడ్డి ఉప ఎన్నికల్లో విజయం సాధించాడు. అయితే ఈ దశాబ్ద కాలంలో ఆత్మకూరు అభివృద్ధి కుంటుపడింది. 2009లో ఆనం రామనారాయణ రెడ్డి అప్పటి పరిస్థితులు దృష్ట్యా ఆత్మకూరు నియోజవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా అయ్యారు. దీంతో వేలాది కోట్ల రూపాయలు నిధులతో ఆత్మకూరు నియోజవర్గం ముఖచిత్రం మారేలా అభివృద్ధి పనులు చేపట్టారు. 4

సాగు లేక అటకెక్కిన
గ్రాసం ధరలు
బీళ్లుగా పొలాలు
పోషకులను ఆదుకునే
పథకాలు కరవు
చర్యలు శూన్యం

# పశువుల పొట్ట నింపని సర్కారు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 1)
జిల్లాలో వ్యవసాయం తర్వాత పాడె రైతుల ప్రధాన జీవనాధారం. పాల దిగుబడి పై వచ్చే ఆదాయంతో లక్షల సంఖ్యలో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటాయి. సాగర్ జలాలు లేక, వ్యవసాయ బోర్లు అడుగంటి వరి పంట సాగు గణనీయంగా తగ్గింది. సాగు భూములు బీళ్లుగా



కనిపిస్తున్నాయి. భానుడు కన్నెర్ర చేస్తుండటంతో రోజు రోజుకూ ఎండలు తీవ్రమై ఉన్న కొద్దిపాటి పచ్చిక బయళ్లు కూడా కనుమరుగయ్యాయి. ఈ క్రమంలో పశుగ్రాసం కొరత తీవ్రమైంది. వేసవిలో అన్నదాతలను ఆదుకునే దిశగా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాల్సిన వైసీపీ ప్రభుత్వం ఆ ఊసే మరిచింది. విధి లేని పరిస్థితుల్లో అధిక ధరలు వెచ్చించి పోషకులు ఎండుగడ్డి కొనుగోలు చేసి పశువుల పొట్ట నింపుతున్నారు.

### గద్దెనెక్కి..మూలకు నెట్టి

వైసీపీ ప్రభుత్వంలో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం కరువైంది. రాయితీ పథకాలు ఒక్కొక్కటిగా దూరమయ్యాయి. అందుబాటులో ఉన్న వాటికి నిదులు విడుదల కాలేదు. పాల ఉత్పత్తి పెంపుతో పాటు ఆర్థిక చేయూతనిచ్చేలా గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను మూలకు నెట్టింది. గత ప్రభుత్వం పాల ఉత్పత్తి పెంచడానికి ఏటా పశువులకు మాగుడు గడ్డి (సైలేజ్ బేళ్లు), అధిక పోషకాలు కలిగిన పశువుల దాణా, వివిధా రకాల పశుగ్రాస విత్తనాలు రాయితీపై అందించారు. (తరువాయి 4లో...)

# ఆంధ్రప్రదేశ్‌లో గెలుపు ఎన్డీఏ కూటమిదే

ఎమ్మెల్యే స్వామి
శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జూన్ 1)
ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమిది గెలుపుని ఎమ్మెల్యే స్వామి జోస్యం చెప్పారు. కొండేపి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభివృద్ధి ఎమ్మెల్యే స్వామి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య శనివారం తిరుమలలో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొండపి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని విధాలా ప్రయత్నాలు చేసిన ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతు పలికారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్, చిత్తూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి గురజాల జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలినేని, ఆయన కొడుకు, కోడలపై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి



కార్యాలయం లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ 2000 మందితో ఒంగోలు రిమ్స్‌కు వచ్చి విధ్వంసం సృష్టించిన బాలినేని, ఆయన కుమారుడు, ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌లో చొరబడి దళితులను చెప్పుతో కొట్టిన బాలినేని కోడలపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అసలు ఘటన వద్ద లేని, ఘటనకు సంబంధం లేని, పూర్వ నేరచరిత్ర లేని టిడిపి కార్యకర్తలపై రౌడీషీట్లు ఎలా ఓపెన్ చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటివరకు గంజాయి బ్యాచ్ పై ఎటువంటి చర్యలు తీసుకున్నారో పోలీసులు చెప్పాలన్నారు. తాను ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన, వీడియో క్లిప్పింగులు ఫోటోలు ఇచ్చిన ఇప్పటివరకు వైసిపి గుండాలపై ఎన్ని కేసులు పెట్టారు పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. సాములు ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని కోరుకుంటున్నామన్నారు. కౌంటింగ్ కూడా ప్రశాంతంగా జరగాలని కోరుతున్నామన్నారు. రెండు రోజుల్లో తాము అధికారంలోకి వస్తామని చెప్పారు. తమ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిని వదిలిపెట్టమన్నారు. పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తామని హెచ్చరించారు. టిడిపి కార్యకర్తలు, నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో కొఠారి నాగేశ్వరరావు, ఎద్దు శశికాంత్ భూషణ్ ఉన్నారు.

# ఆనం వైపే ఆత్మకూరు..!

2024 ఎన్నికల ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి నియోజకవర్గంలో ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లినా ఓటర్లు ఆయన అభివృద్ధిని ఉటంకిస్తూ జేజేలు పలుకుతూ ఆయన వెంట నడిచారు. ఓవైపు తెలుగుదేశం బలం.. మరోవైపు ఆనం అభివృద్ధి మంత్రం వెరసి వైసిపి కోటను బద్దలు కొట్టేలా ఆనం వైపు ఓటర్లు అధిక శాతం నిలబడ్డారని అదే ఆయనకు గెలుపుకు సోపానమని నియోజకవర్గంలో సర్వత్ర చర్చ జరుగుతుంది. దీనికి తోడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన నాయకులు అయిన ఆత్మకూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బొల్లినేని కృష్ణయ్య నాయుడు ఆనం గెలుపును తమ గెలుపుగా భావించి వారు వర్గీయులు పూర్తి అండదండలు అందించారు. తెలుగుదేశం పార్టీ ,భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ కూటమిగా కలవడంతో నియోజవర్గంలో ఆ పార్టీ ఓటర్లు గంప గుర్తుగా ఆనం వైపు పడ్డాయని రాజకీయ పరిశీలకులు తెలియజేస్తున్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆనం రామనారాయణ రెడ్డి తండ్రి ఆనం వెంకు రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి ఆ పార్టీ ఆవిర్భావ అనంతరం తొలి విజయాన్ని నమోదు చేశారు. అనంతరం దశాబ్ద కాలం పాటు మళ్ళీ తెలుగుదేశం వైపు ఆ నియోజకవర్గ ఓటర్లు మొగ్గు చూపలేదు. 1994లో కొమ్మి లక్ష్మయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 2004లో కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలవడంతో తెలుగుదేశం బలంతో విజయాన్ని నమోదు చేశారు. అయితే నాటినుండి నేటి వరకు నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయాలు కరువయ్యాయి. మళ్లీ ఆనం రామనారాయణ రెడ్డి 2024లో ఆత్మకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా నిలవడం, కేవలం 50 రోజుల్లో నే ఆయన సుడిగాలి పర్యటన తో ఆనం చతురతతో ఓటర్లను అక్కున చేర్చుకోగలిగారు. ఆనం అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పలువురు నేతలు తండోపతండాలుగా వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. దీనికి తోడు మేకపాటి కుటుంబ కుల పొరపచ్చాలు కూడా ఆనంకి లాభించాయి. ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపడంతో మేకపాటి సొంత మండలంలో వైకాపాకు బీటలు వారాయి. ఫలితంగా ఆనం విజయానికి డోకా లేదని చర్చ సర్వత్ర కొనసాగుతుంది. మరో నాలుగు రోజుల్లో ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పులో ఆనం మెజార్టీ తేలనుంది.

# కౌంటింగ్ కేంద్రాన్నిసందర్శించిన కలెక్టర్, ఎస్పీ




రిపోర్ట్స్ తయారుచేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు అంకెలపరంగా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి విషయాలలో అప్రమత్తత చేయడానికి ఏవిధంగా కౌంటింగ్‌కు సన్నద్ధం కావాలో సిబ్బందికి అవగాహన కల్పించడానికి సోమవారం శిక్షణా కార్యక్రమంతోపాటు డ్రైరన్ కూడా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.



# పశువుల పొట్ట నింపని సర్కారు

ప్రస్తుతం పశుగ్రాసం విత్తనాలు ఇస్తామంటున్నా ఎప్పుడో తెలియడం లేదు. నాణ్యత లేని దాణామృతం అందజేస్తుండటంతో పశు పోషకులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. దళితులకు రాయితీపై పాడి పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరూ లేకపోయింది.

**గ్రాసం క్షేత్రాల ఊసేదీ..**

గత ప్రభుత్వం చంద్రన్న బహు వార్షిక పశుగ్రాస క్షేత్రాలను విస్తారంగా సాగు చేయించింది. రాయితీపై పశు పోషకులకు విత్తనాలు, నారు అందించేవారు. ఎకరాకు ఏడాది కాలంలో సామగ్రి, విత్తనాల కొనుగోలుకు రూ.38,624., కూలీలకు రూ.45 వేలు మంజూరు చేసేవారు. రెండేళ్లపాటు ఈ పథకంలో రైతులు పశు గ్రాసం పెంచుకొనేవారు. వేసవిలో పశుగ్రాసం కొరతతో అన్ని ప్రాంతాలకు రాయితీ పై ఈ పచ్చగడ్డి సంఫరా చేసి రైతులు అదానపు ఆదాయం కూడా పొందేవారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ పథాకాన్ని ఆపేసింది.

**ట్రాక్టర్ రూ.15 వేలు నుంచి రూ.16 వేలు..**

పశుగ్రాసం కొరత తీవ్రం కావడంతో ఎండు గడ్డి ధరలు అధికమయ్యాయి. ట్రాక్టర్ ఎండుగడ్డి ధర రూ. 15 వేల నుంచి రూ.16 వేల వరకు పలుకుతోంది. నాలుగు నెలల కిందట చుట్ట వరిగడ్డి రూ.90 నుంచి రూ.110 ధర పలకగా ఇప్పుడు ఏకంగా రూ.210కి చేరింది. అయినప్పటికీ పోషకులు జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు బాపట్ల, నంద్యాల ప్రాంతాల నుంచి విధి లేని పరిస్థితుల్లో అధిక ధర వెచ్చించి పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. పశువులకు మేతగా వేస్తున్నారు.

# అందరిపై ఆంజనేయుడి ఆశీస్సులు ఉండాలి

**నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి**

**మూడో డివిజన్ మైపాడు గేట్ వద్ద వైభవంగా అభయ ఆంజనేయ పునఃవిగ్రహ ప్రతిష్ట మహోత్సవం**

**విజయభాస్కర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన టీడీపీ నేతలు, నిర్వాహకులు**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 1)**

నెల్లూరు నగరం 3వ డివిజన్‌లో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి పునః విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి విచ్చేశారు. తొలుత స్థానిక టీడీపీ నాయకులు, అర్చకులు వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అభయ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అభయ ఆంజనేయస్వామి చల్లని దీవెనలు, ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలతో జీవించాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# జన జాతరను విజయవంతం చేయాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 1)**

మాదిగ ఉద్యమాల పురటిగడ్డ ఈదుమూడి గ్రామంలో జులై 7వ తేదీన జరుగునున్న జన జాతరను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. నగరంలోని ఎంసీఏ భవన్లో జరిగిన మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ సమావేశం నిర్వహించి అందులో జన జాతరను నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 30 సంవత్సరాల నుంచి వర్గీకరణ పేరుతో మోసం చేసే వ్యక్తులను ఇక నమ్మరని అన్నారు. ఇప్పటివరకు మాదిగలను తాకట్టు పెట్టిన వారికి వ్యతిరేకంగా వితృస్థాయిలో నూతన ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమంలో తీసుకు వెళ్లేందుకు కృషిచేయాలని భావించామని తెలిపారు. ఈదుమూడి గ్రామంలో మాదిగ అమరవీరులను స్మరించుకునేందుకు మాదిగల జన జాతర లో కవులు, కళాకారులు సంసిద్ధింగా నేతలను గౌరవించుకుంటూ 30ఏళ్ల ఉద్యమంలో అమరులైన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేతలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు అన్ని విధాలా ఎంఆర్‌పీఎస్ అండగా ఉండేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నంద్రు నరసింహ మాదిగ, ఓదేలు మాదిగ, శ్రీధర్ మాదిగ, విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కోటి మాదిగ, గరటయ్య మాదిగ, డేవిడ్ మాదిగ, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, యేసయ్య,మాధవ్, శ్రీనివాసరావు తదితర ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేతలు పాల్గొన్నారు.

# అభ్యర్థులతో ఆర్ఓ సమావేశం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 1)

మార్కాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా తన కార్యాలయంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులతో శనివారం సమావేశం అయ్యారు. కౌంటింగ్ బూత్లో కూర్చునే ఏజెంట్లకు సంబంధించిన వివిధ అంశాలను వెల్లడించారు. కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎన్డీఏ కూటమి నేతలు, కాంగ్రెస్, ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లు పాల్గొన్నారు.


# 4న అన్ని గ్రామాల్లో 144 సెక్షన్




(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జూన్ 1)

సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా జూన్ 4వ తేదీన మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని మద్దిపాడు ఎస్.ఐ మహేష్ విజ్ఞప్తి చేసారు. ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసంచా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు జల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడమైందన్నారు. మద్దిపాడు , పరిసర గ్రామ ప్రజలు పోలీస్ వారి సూచనను గమనించి పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరారు. జూన్ 4వ తేదీ నాడు పైన తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 1)

నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, ఆకు పూజ, వడ మాల కార్యక్రమాలు ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైబవంగా జరిగాయి. ఉభయకర్తలుగా రుద్రకోట శ్రీనివాసులు ,రాజేశ్వరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పై పూజా కార్యక్రమాల్లో కార్యనిర్వహణాదికారి శ్రీ వి గిరికృష్ణ, అర్చక సిబ్బంది , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్ ముగింపు సంబరాలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 1)

విద్యార్థులు నూతన విషయాలు తెలుసుకోవడానికి, మానసిక ఉల్లాసం పొందటానికి సమ్మర్ క్యాంప్ ముగింపు సంబరాలు, క్యాంపులు ఉపయోగపడతాయని డాక్టర్ చాపల వంశీ కృష్ణ తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా వల్లెపు ధనుశ్రీలి ప్రదర్శన నిర్వహించారు. (ఒంగోలు నివాసి,యోగా చాంపియన్, రాష్ట్రస్థాయి లో మొదటి స్థానం, జాతీయస్థాయి లో8వ స్థానం). విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలను నింపేందుకే ఈ చిల్డ్రన్ క్లబ్ లు ఉపయోగపడతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ తెలిపారు. మే 25 నుండి జూన్ 1వరకు ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ఈరోజుతో ముగిసింది ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ చాపల వంశీకృష్ణ పాల్గొని క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులు అందరికీ బహుమతులు అందజేశారు. మానసిక ఉల్లాసానికి, విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించుకోవడానికి, తెలియని విషయాలు తెలుసుకోవడానికి ఇటువంటి క్యాంపులు బాగా ఉపయోగపడతాయన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులంతా టీవీలు,సెల్ ఫోన్‌లకు పరిమితమైపోయారు. తల్లిదండ్రులంతా ఉరుకులు, పరుగులతో జీవనం సాగిస్తూ విద్యార్థుల అభివృద్ధిని విద్యాసంస్థలు చూసుకుంటాయన్న భ్రమల్లో ఉంటున్నారు. ఇలాంటి సందర్భంలో చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు ఇలాంటి సమ్మర్ క్యాంపులు నిర్వహించి చాలామంది విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించే ప్రయత్నం చేయడం గొప్ప విషయం అని అన్నారు. వీటిని మున్ముందు కూడా కొనసాగించాలని కోరారు. పాతకాలం కథలు, సామెతలు, పొడుపు కథలు, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే కేంద్రాలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ సమ్మర్ క్యాంపు విద్యార్థులకు ఒక వరం లాంటిదని అన్నారు. సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఈ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. విద్యార్థులందరికీ పరీక్ష రాసే అట్ట ,పెన్ను, నోట్సులు, జామెంట్రీ బాక్స్‌లు అందజేశారు. నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారేళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ నగర సమగ్రాభివృద్ధిలో భాగంగా, చిన్నతనం నుంచి విద్యార్థుల్లో మెలకువలు పెంచే శిక్షణ కేంద్రాలు ఇంకా పెరగాలని,అలాంటి కేంద్రాలు నిర్వహిస్తున్న ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ వారికి నగరాభివృద్ధి కమిటీ తరఫున సంపూర్ణ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ విజ్ఞానం, వినోదం, వికాసం, లక్ష్యాలతో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, విద్యార్థుల్లో శాస్త్రీయ భావాలు నింపేందుకు ఈ చిల్డ్రన్ క్లబ్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపు లో గడిచిన 8 రోజులుగా పలు రకాల విద్యల్లో మెలుకువలు నేర్పామని, ప్రతి ఒక్క విద్యార్థిలో కొన్ని నైపున్యాలు దాగి ఉన్నాయి, వాటిని వెలికి తీసేందుకు మాకు పలువురు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, డాక్టర్లు, మేధావులు ఉపయోగపడ్డారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం జరగడానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు ఎనిమిది రోజులపాటు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. చిన్నారి రాదా రమణి భరతనాట్య ప్రదర్శన చక్కగా ప్రదర్శించింది. ఈ క్యాంపు చాలా ఉత్సాహ పూరితంగా జరిగిందని, విద్యార్థులందరూ చాలా విషయాలు నేర్చుకున్నారని ఇటువంటి క్యాంపులు ఇంకా జరపాలని, నిర్వహించిన వారికి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కొత్త విషయాలు నేర్పిన టీచర్లు, జెవివి సభ్యులు రామన్, వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేఎఫ్ బాబు, ప్రజానాట్య మండలి నగర కార్యదర్శి ఇంద్రజ్యోతి, జూనియర్ చాంబర్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కోణంకి వరుణ్, ప్రజానాట్యమండలి మాజీ జిల్లా కార్యదర్శి జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఫకీర్ పాలెంలో అన్నదాన కార్యక్రమం విజయవంతం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**ఆంజనేయస్వామి వారికి భారీ గజమాల సమర్పించిన వైనం**

**సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు చేసిన**

**పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు**

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 1)

సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పకీరు పాలెం గ్రామంలో స్థానిక ఓవి రోడ్డు ప్రక్కన రాముల వారి దేవస్థానం కి ఉత్తరంభాగాన సొంత నిధులతో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసిన పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం స్వామి వారి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరము కూడా స్వామివారికి గజమాల స్వామి వారి మెడలో వేసి తర్వాత తమలపాకులు దండతో మరొకమాల ఏర్పాటు చేసి స్వామివారికి విగ్రహం చుట్టూ రంగురంగుల తోరణాలతో అలంకరణ ఏర్పాటు విజయవంతంగా చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రజలే కాకుండా ఇతర గ్రామాల భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో శనివారం నాడు ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా పకీరుపాలెం గ్రామంలో స్వామివారి విగ్రహం ముందుకు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన టిఫిన్ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఊహించని రీతిలో ప్రజలు భక్తులు ఇక్కడికి అధిక సంఖ్యలో తరలిరావడం ఎంతో శుభసూచకమని పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని భక్తులు వారి వారి కోరికలు ఇక్కడ తీర్చుకున్నారు . అనంతరం పాకనాటి సుబ్బారెడ్డి భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల ప్రత్యేకంగా పాకనాటి అనసూయమ్మ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాటిస్పేట్ చేసి చివరి వరకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. గత తొమ్మిది సంవత్సరాల క్రితం పైగానే ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో శు భసూచికంగా ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఇక్కడ రాముల వారి దేవస్థానం ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయకముందు ఓవి రోడ్డు మీద ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరిగేవి అని ఇక్కడ రాములవారు ఆంజనేయస్వామి విగ్రహాలు ఏర్పాటు చేసిన తర్వాత రోడ్డు ప్రమాదాలు పూర్తిస్థాయిలో జరగకుండా స్వామివార్లు నివారించగలిగినారని, యావత్తు భక్తులు ప్రజలు చెప్పుకుంటున్నారు ఇది జగమెరిగిన సత్యం ఏది ఏమైనప్పటికీ ఆంజనేయ స్వామి జయంతి శనివారం నాడు రావడం ఈ కార్యక్రమం పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు సొంత నిధులతో ఖర్చుపెట్టి ఇటు విగ్రహం ఏర్పాటు అన్నదాన కార్యక్రమం వారి సొంత నిధులతో





ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు పాకనాటి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల పట్ల ప్రత్యేకంగా ఇటు భక్తులు అటు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఉపాధి కూలీలకు వేసవి భత్యం ఇవ్వాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జూన్ 1)**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేసవి భత్యం ప్రభుత్వ పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కందులూరులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలను ప్రోత్సహించే ఉద్దేశంతో గతంలో ఫిబ్రవరి నెలలో చేసిన పనికి 20% మార్చి నెలలో 30% ఏప్రిల్, మే నెలలో 35 శాతం వేతనాన్ని పెంచి అదనపు పారితోషకంగా ఇచ్చేవారని తెలిపారు. ప్రస్తుతం దాన్ని రద్దు చేయడం అన్యాయమని అన్నారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో 50 డిగ్రీల స్థాయిలో ఎండలు కాస్తున్నాయని, తీవ్రమైన వడగాళ్లు వీస్తున్నాయని, అయినా పేదలు పొట్టకూటి కోసం ఈ పనులకు వస్తున్నారని తెలిపారు. అటువంటి స్థితిలో ఏదైనా ఊహించని ప్రమాదం జరిగితే వారి జీవితాలు అస్తవ్యస్తమవుతాయని అన్నారు. మానవతా హృదయంతో పేదలను ఆదుకునేందుకు గతంలో ఇచ్చిన విధంగానే సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో పలుగు, పార,తట్ట లాంటి పనిముట్లు ప్రభుత్వ నిధులతో కొని ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే వారని, వాటిని కూడా తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ పథకం ద్వారా పేదల చేతుల్లోకి ప్రభుత్వం నిధులు వస్తే అవి వారి కొనుగోలు శక్తిని పెంచుతాయని పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు దేశంలో 20 కోట్ల మంది పేదలు పనిచేస్తున్న ఉపాధి హామీకి నిధులు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ఈ డిమాండ్లను సానుకూలంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజస్ మాట్లాడుతూ కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, పని అడిగిన వారందరికీ పని కల్పించాలని, లేదా చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. ప్రతి సంవత్సరం 100 రోజుల పనికి ప్రణాళిక రూపొందించగా అవి 50 రోజుల్లోపే అయిపోతున్నాయని అన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులవల్ల పని దినాలు తగ్గుతున్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఏడాదికి ప్రభుత్వం 200 రోజులకు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు.

# నిమ్మ తోటలను పరిశీలించిన ఉద్యానశాఖాధికారి ఎం అంజలి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 1)**

మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో శనివారం నిమ్మతోటలను మండల ఉద్యాన శాఖాధికారి ఎం అంజలి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ తెగుళ్ళను పరిశీలించి, నీటి యాజమాఖ్య పద్ధతుల గురించి ఆమె రైతులతో మాట్లాడారు. నీటి యాజమాన్యం విషయంలో కొద్దిపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా వేసవిలోను నిమ్మ తోటల నంచి నాణ్యమైన దిగుబడి పొందవచ్చని తెలిపారు. నేల స్వభావం, వాతావరణం, మొక్క వయసు ఆధారంగా ఎంత నీరు పెట్టాలన్నది ఆధారపడి ఉంటుందన్నారు. పూత, పిందె దశలో ఉంటే తోటకు క్రమం తప్పకుండా నీరందించాలన్నారు. డ్రిప్ పద్ధతిలో అయితే నారు ఆదా కావడంతోపాటు నారు కుళ్ళు తెగులను నివారించవచ్చన్నారు. నేరుగా మొదలను తాకే విధంగా నీరు పెడితే వేలు దెబ్బతిని దెబ్బతిని మొక్క ఎండిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఎండు ఆకులు లేదా వరిపొట్టు లేదా వేరుశనగ పొట్టును చెట్ల పాదుల్లో వేయడం వేయడం వల్ల నీరు తొందరగా ఆవిరైపోకుండా ఉంటుందన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నేల ఆరుదలను గమనిస్తూ ఓ క్రమ పద్ధతిలో నీరు అందించాలన్నారు.అలాగే కొమ్మకత్తిరింపుల గురించి వివరించారు. ఆకు మడత ఉత్పత్తి ఎక్కువగా ఆశించి ఆకులు రాలిపోవడం గమనించడం జరిగితే వెంటనే వేప నూనె 10,000 పి.పి.యం. 5. మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే వాడు, ఎండకట్టడం పద్ధతి గురించి వివరించారు. సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతన అందిస్తాయి. కానీ అలా చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్లలో మాత్రమే అధిక దిగుబడులను పొందేందుకు మొక్కల్లో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే గజ్జి తెగులు నివారణ గురించి తెలిపారు. తెగులు సోకిన కొమ్మలు కత్తిరించి స్ట్రెప్టోసైక్లిన్ 1గా మరియు బైటాక్స్ 30గ్రా 10 లీటర్ల నీరు వంతున కలిపి 20 రోజుల వ్యవధిలో వర్షాకాలంలో రెండు మూడు సార్లు పిచికారి చేయాలన్నారు. చెట్లు మొదళ్ళ పైన, పెద్దకొమ్మల పైనా గట్టి తెగులు ఉంటే ఉన్న బెరడును కత్తితో గోకి బోర్డో పేస్టు పూయాలన్నారు. కార్యక్రమంలో విఏలు సుమా, రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్



ఫొటో నెం. 11, 12, 13

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 1)**

ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ చుట్టు ప్రక్కల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె.ఆరీఫ్ హాఫీజ్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం, బారికేడ్ల ఏర్పాట్లు, కనుపర్తిపాడు, జెడ్పీ హైస్కూల్ నందు పార్టీ అభ్యర్థులు, నాయకుల పార్కింగ్ ప్రాంతాలను స్వయంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా మూడంచెల భద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ యాక్టు 30 , 144 సెక్షన్లు అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగరాదన్నారు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ పరిధిలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండటం గానీ, సమావేశాలు గానీ నిర్వహించారాదని సూచించారు. అభ్యర్థులు, ఏజెంట్ల యొక్క వాహనాల నిర్దారించబడిన స్థలం యందు మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఇతర అభ్యర్థులు, ఏజెంట్లతో ఎలాంటి వాగ్వివాదాలకు దిగారాదన్నారు. ఏవైనా సందేహాలు వుంటే సంబంధిత ఆర్వోతో సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఏజెంట్స్ తప్పనిసరిగా జారీ చేసిన ఐడీ కార్డు , అధార్ తీసుకురావాలి. కేవలం తెల్లకాగితం, బాల్ పెన్ మాత్రమే అనుమతి.... కానీ మొబైల్, ఇంక్ పెన్, వాటర్ బాటిల్, అగ్గిపెట్టె వంటివి ఏజెంట్స్ తీసుకురావద్దన్నారు. ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత గెలుపొందిన అభ్యర్థి వారి మద్దతుదారులు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డప్పులు వాయించడం, బాణా సంచా పేల్చడం వంటివి పూర్తిగా నిషేదమన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని "రెడ్ జోన్"గా గుర్తించినందున కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎవరూ డ్రోన్‌లను ఎగురవేయకూడదన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పోలీస్ వారు విధించిన ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.





# ఉగ్రన్న భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి మిత్ర బృందం





**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 1)**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పామూరు పట్టణంలోని మదన వేణుగోపాల స్వామి దేవస్థానంలో టిడిపి యువ నాయకులు పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మూర్తి , కె కోటి, జి మాలకొండయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్కె అఫ్రిద్, కె భాను, సాయి లక్ష్మణ్, చందు, జస్వంత్, హరీష్ , పందు, భరణి, తదితర ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

# మార్కాపురంలో దొంగల హల్చల్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 1)**

మార్కాపురం పట్టణంలోని కొండారెడ్డి కాలనీలో బండారు తిరుపతమ్మ, బత్తుల తిరుపమ్మ నివాసాల్లో దొంగలు పడి రూ.6 లక్షల విలువైన సొత్తును దోచుకున్నారు. బాధితురాలు తిరుపతమ్మ కథనం ప్రకారం 74 గ్రాముల బంగారం, 36 తులాల వెండి, రూ.18 వేలు నగదు అపహరణకు గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు మార్కాపురం పట్టణ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

# మూడు రోజులు ఒంగోలులో ఎంపీ మాగుంట పర్యటన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 1)**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను ఎంపీ మాగుంట కార్యాలయ వర్గాలు వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ , 3వతేదీ, నాల్గో తేదీలలో జరిగే పర్యటన కార్యక్రమ వివరాలు వివరించారు. ఈ నెల 2వ తేదీ ఉదయం 11.00గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 06గంటలకు ఒంగోలులో జరిగే స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. అదేవిధంగా ఈ నెల 3వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 10 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 11.30గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 7గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ నెల 4వ తేదీ ఉదయం 8గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 9గంటలకు ఒంగోలులో రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే ఒంగోలు పార్లమెంటు, శాసనసభ 7 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిశీలన ఉంటుందన్నారు. ఉదయం 11.30గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు.

# ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నారా.. వీటిని తినండి..








కండరాల పెరుగుదల, బలానికి ప్రోటీన్ అవసరం. మనం తినే ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటే చాలా మంచిది. నాన్‌వెజిటేరియన్స్ అయితే, చికెన్, మీట్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అదే వెజిటేరియన్స్‌లో కొన్ని ఫుడ్స్ మాత్రమే ఉంటుంది.

**కాటేజీ చీజ్..**డెయిరీ ప్రోడక్ట్స్ కాటేజ్ చీజ్‌లో కూడా ప్రోటీన్స్, కాల్షియం, ప్రో బయోటిక్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది కడుపు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని అలానే తీసుకోవచ్చు. లేదా స్మూతీ, డిప్, డ్రెస్సింగ్‌లో వాడొచ్చు. కాటేజ్ చీజ్ అనేది కాస్తా పుల్లగా, తియ్యగా ఉంటుంది.

ఇంట్లోనే ప్రోటీన్ డ్రింక్ చేసేయండి..

**టోఫు..**శాకాహారులకి టోఫు మంచిది. అందులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలు, సోయాతో తయారుచేయబడినవి. మంచి మొత్తంలో ప్రోటీన్ కలిగి ఉంటాయి. దీనిని వంటల్లో వాడుకోవచ్చు.

**ఎలా చేసినా రుచిగా ఉంటుంది.**

**చేపలు..**సీ ఫుడ్స్‌లో కూడా ప్రోటీన్ ఉంటుంది. చేపలు, షెల్‌ఫిష్‌లలో కూడా ప్రోటీన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి రుచిగా మాత్రమే కాదు ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి గుండె, బ్రెయిన్ హెల్త్‌కి మంచివి. ఇందులో ట్యూనా, రొయ్యల వంటిని తీసుకోవచ్చు. ఇవి రుచికరంగా ఉండడమే కాకుండా పోషకాలతో నిండి ఉంటాయి.

**చిక్కుళ్ళు..**ప్రోటీన్ ఉన్న ఫుడ్స్‌లో పప్పు ధాన్యాలు, బీన్స్, కాయధాన్యాలు, శనగలు ఉన్నాయి. వీటిని రకరకాలుగా వాడొచ్చు. ఇందులో ప్రోటీన్, ఫైబర్, ముఖ్య విటమిన్స్, ఖనిజాలు ఉంటాయి. వీటిని సాంబార్, పప్పులు చేయొచ్చు.

**నట్స్..**నట్స్‌లోనూ ఎక్కువగా ప్రోటీన్ ఉంటుంది. దీనిని ఎలా తీసుకున్నా పోషకాలు ఎక్కువగా అందుతాయి. అందులో ముఖ్యంగా బాదం, వాల్‌నట్స్, చియా సీడ్స్‌లో హెల్దీ ఫ్యాట్స్, ముఖ్య పోషకాలు ఉన్నాయి. దీనిని పెరుగు, ఓట్స్, సలాడ్స్‌లో కలిపి తీసుకోవచ్చు.



# బేకింగ్ సోడాని ఇలా వాడితే చర్మ, జుట్టు సమస్యలు దూరం..

బేకింగ్ సోడా, సోడియం బై కార్బోనేట్.. దీనిని మనం ఇళ్ళలో ఎక్కువగా వాడతాం. వంటల్లో వాడే ఈ బేకింగ్ సోడాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఇందులో గుండెల్లో మంటని తగ్గించడం నుంచి పళ్ళు తెల్లబరిచే వరకూ చాలా లాభాలున్నాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే, దీనిని జుట్టు, చర్మానికి కూడా వాడొచ్చు. దీని వల్ల ఏమేం లాభాలున్నాయో తెలుసుకోండి..




**సన్‌బర్న్..**ఎండాకాలంలో ఎండలు బాగా పెరగడం వల్ల సన్ బర్న్, సన్ స్పాట్స్ వంటి సమస్యలు ఉంటాయి. వీటి కారణంగా మంట, చికాకు నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేడి కారణంగా వచ్చిన పొక్కులని ఇది దూరం చేస్తుంది.

హెయిర్ డ్యామేజ్‌ని తగ్గించే సీరమ్..

**చర్మ కాంతి కోసం..**బేకింగ్ సోడా తక్కువ ధరకే దొరుకుతుంది. దీనిని వాడడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అంతే కాకుండా డెడ్ స్కిన్ సెల్స్ దూరమై బ్యాలెన్స్ సరిగ్గా ఉంటుంది. దీని వల్ల స్కిన్ అందంగా మారుతుంది.



**జిడ్డు దూరం..**కొంతమంది జుట్టు జిడ్డుగా ఉండి కాస్తా దుర్వాసన కూడా ఉంటుంది. బేకింగ్ సోడా జుట్టులోని జిడ్డుతనాన్ని దూరం చేస్తుంది. వాసన రాకుండా చూస్తుంది. ఇది స్కాల్ఫ్‌లో స్థాయిని మెంటెయిన్ చేసి స్కాల్ప్‌ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. కానీ, దీనిని అతిగా వాడితే జుట్టు, చర్మానికి మంచిది కాదు. వాడే ముందు మన చర్మానికి పడుతుందా లేదా.. ఏమైనా సమస్యలు వస్తాయో లేదా అనేది తెలుసుకుని వాడండి. దీని వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి.

**పాదాలకి..**చాలా మంది పాదాల కింది చర్మం గట్టిగా మారుతుంది. అలా కాకుండా డెడ్ స్కిన్ సమస్య దూరమవ్వాలంటే బేకింగ్ సోడా కలిపిన నీటిలో పాదాలను నానబెట్టి తర్వాత రుద్దితే దుమ్ము, మృత చర్మం దూరమవుతుంది.

**మిగతా బెనిఫిట్స్..**చర్మ వ్యాధి నిపుణుల ప్రకారం, బేకింగ్ సోడా సహజమైన స్క్రబ్‌గా పనిచేస్తుంది. ఇది మృత చర్మ కణాలను కూడా తొలగించి చర్మాన్ని కాంతివతంగా మారుతుస్తుంది.

ఇది బ్యాక్టీరియాని దూరం చేస్తుంది.



దీని వల్ల చర్మ చికాకు, వాపు, మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తుంది.

బేకింగ్ సోడాని వాడితే చర్మం పొడిబారుతుంది.

వీటిని వాడే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

బేకింగ్ సోడాని ఇలా వాడితే చర్మ, జుట్టు సమస్యలు దూరం..?

**కాఫీ పొడి..**కాఫీ పౌడర్ జుట్టు సంరక్షణలో, చర్మ సంరక్షణలో ముందుంటుంది. జుట్టు పెరుగుదలకి కాఫీ పౌడర్ చాలా మంచిది. కాఫీ పౌడర్ మూలాల నుండి జుట్టుని బలోపేతం చేయడానికి హెల్ప్ చేస్తుంది. కాఫీ పౌడర్ పొడి జుట్టుతో పాటు డ్యామేజ్ అయిన జుట్టుని స్ట్రెయిట్ చేస్తుంది. జుట్టుని మృదువుగా చేయడానికి కాఫీ

# గ్యాస్ సిలిండర్ వాడేటప్పుడు వీటిని గుర్తుంచుకోండి..

వంట చేసేందుకు నేడు చాలా మంది వంట గ్యాస్ వాడతారు. దీనిని వాడేటప్పుడు కొన్ని విషయాలు కచ్చితంగా గుర్తుంచుకోవాలి. కొత్త కనెక్షన్ నుంచి సీజన్స్ మారే టైమ్ వరకూ దానిని ఎలా వాడాలో తెలిసి ఉండాలి. దీని వల్ల సరిగ్గా వాడుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలి.

**సిలిండర్ మార్చేటప్పుడు..**

సిలిండర్ మీరు సరైన డీలర్ నుంచి తీసుకున్నారని గుర్తుంచుకోండి.


సిలిండర్ డెలివరీ అయినప్పుడు కంపెనీ సీల్, సిలిండర్ సరిగ్గా సీల్ చేశారో లేదోనని గుర్తుంచుకోవాలి.

సీల్ చిరిగిపోతే దానిని వాడొద్దు.

సిలిండర్ లోపల డేట్‌ని చూడాలి.

అంటే జనవరి నుంచి మార్చి వరకూ అని  అంటే ఏప్రిల్ నుంచి జూన్







వరకూ అని జులై నుండి సెప్టెంబర్ వరకూ అని అక్టోబర్ నుండి డిసెబర్ వరకూ అని అర్థం.

ఉదాహారణకి  తేదీ ఉంటే అది మార్చి వరకూ వాడొచ్చు అని అర్థం.

డేట్ ఎక్స్‌పైర్ అయితే ఆ సిలిండర్ వాడొద్దు.

వాడే ముందు సోప్ వాటర్ పూస్తే గ్యాస్ లీకేజి గురించి తెలుసుకోవచ్చు.

వంట చేసేటప్పుడు..

అదే విధంగా, గ్యాస్‌పై వంట చేసేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి.

మంచి వెంటిలేషన్ ఉండాలి.

తలుపు, కిటికీలు దెరిచి ఉంచాలి

మండే పదార్థాలు దగ్గర ఉండొద్దు.

బట్టలు కూడా జాగ్రత్తగా వేసుకోవాలి.

సిలిండర్ వాడనప్పుడు రెగ్యులేటర్ ఆఫ్ చేయాలి.

గాలి వచ్చే చోట సిలిండర్స్‌ని పెట్టాలి.

ఎలా పెట్టాలి..

సిలిండర్‌ని ఎప్పుడు కూడా పడుకోబెట్టొద్దు. నిలబెట్టాలి.

సంవత్సారినికి ఓ సారి రెగ్యులేటర్, ట్యూబ్‌ని మార్చాలి.

సర్టిఫైడ్‌వి మాత్రమే వాడాలి.

సురక్షితమైన పరికరాలను వాడాలి.

సిలిండర్‌కి హాని కలిగించే పనులు చేయొద్దు.

ప్రమాదం జరిగినప్పుడు..

రెగ్యులేటర్ బర్నర్స్ నాబ్స్ మూసివేయండి.

వెంటిలేషన్ కోసం తలుపులు, కిటికీలు తెలరవండి.

లైట్స్, మంటకి కారణమయ్యే వాటిని దూరమవ్వండి. లైట్స్, కరెంట్ స్విచెస్ ఆఫ్ చేయాలి.

కరెంట్‌ని డిస్‌కనెక్ట్ చేయండి.

మంటకి కారణమయ్యే వాటిని దూరం పెట్టండి.

# ఈ ఆకులని తింటే శరీరంలో కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ తగ్గుతాయుట..

మన ప్రకృతిలో చాలా ఆకుకూరలు, మూలికలు ఉన్నాయి. ఇందులో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. కొన్ని ఆకులు ఎన్నో వ్యాధులకి పరిష్కారంగా వాడొచ్చు. ఎన్నో ఔషధగుణాల కారణంగా అనేక వ్యాధులకి ఉపశమనంగా వాడొచ్చు. అలాంటి ఆకులు గురించి తెలుసుకోండి.

**మెంతి కూర..**మెంతికూరని తినడానికి చేదుగా ఉంటుంది. కానీ, దీనిని తినడం వల్ల గుండెపోటుకి కారణమయ్యే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. షుగర్‌ని కంట్రోల్ చేస్తుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా మన వంటల్లో యాడ్ చేసుకోవాలి.

ఈ సింపుల్ టిప్స్‌తో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోండి..

**బిర్యానీ ఆకు..**బిర్యానీ ఆకుల్లో కూడా ఎన్నో అద్భుత గుణాలున్నాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జీర్ణవ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. కడుపునొప్పిని తగ్గిస్తుంది. మలబద్ధకం దూరమవుతుంది. అతిసారం నుండి ఉపశమనం ఉంటుంది. షుగర్ ఉన్నవారికి కూడా ఈ ఆకులు చాలా మంచివి.

**కొత్తిమీర..**మీ ఆహార రుచి, వాసనని పెంచడంలో కొత్తిమీర కూడా ముందుంటుంది. ఈ ఆకుల్లో విటమిన్స్ ఎ, సి, ఈలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల దృష్టి సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. రక్తకణాలను సమర్థవంతంగా చేసి రక్తప్రవాహాన్ని పెంచుతుంది.

**కరివేపాకు..**కరివేపాకులని వంటల్లో వాడతాం. దీని వల్ల వంటకి రుచి పెరుగుతుంది. దీని వల్ల గ్లూకోజ్ కూడా కంట్రోల్ అవుతుంది. ఈ ఆకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనతని నయం చేస్తుంది. హిమోగ్లోబిన్‌ని పెంచుతుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తినడం మంచిది.









# మహేశ్-రాజమౌళిల సినిమాలో పాత్ర.. కట్టప్ప ఏమన్నారంటే



'బాహుబలి' కట్టప్పగా అందరికీ చేరువైన నటుడు సత్యరాజ్ . ప్రస్తుతం యంగ్ హీరోలతో పోటీ పడుతూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. 'వెపన్'తో జూన్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. రాజమౌళి-మహేశ్ ప్రాజెక్ట్‌లో అవకాశంపై మాట్లాడారు.

'రాజమౌళికి నేను రుణపడి ఉన్నాను. సౌత్ ఇండియాలో నన్ను సత్యరాజ్‌గా గుర్తిస్తారు. బాహుబలి తర్వాత ప్రపంచం మొత్తానికి నేను కట్టప్పగా పరిచయమయ్యాను. ఇప్పుడు దీని యానిమేషన్ సిరీస్ వచ్చాక చిన్నపిల్లలూ నన్ను ఇలానే గుర్తిస్తారు. 'బాహుబలి' సినిమాలో నాకు కండలు ఉన్నట్లు చూపించారు. ఇప్పుడు ఈ సిరీస్‌లో వాటిని ఇంకా ఎక్కువగా చూపించారు. పిల్లలందరూ నేను అలానే ఉంటానని అనుకుంటారు. మహేశ్‌తోతీయనున్న ప్రాజెక్ట్‌లో పాత్ర కోసం నన్నెవరూ సంప్రదించలేదు. రాజమౌళి నిజంగానే ఇందులో పాత్ర ఇస్తే నేను వెంటనే అంగీకరిస్తాను' అని అన్నారు.

ఇక మోదీ బయోపిక్‌లో నటించనున్నట్లు వచ్చిన వార్తలపై మరోసారి స్పందించారు. 'మోదీ బయోపిక్‌లో నటించడం లేదు. నేను కొంచెం ఆయనలా కనిపిస్తాను. ఎవరో మా ఇద్దరి ఫొటోలు పక్కపక్కన పెట్టి నేను ఆ బయోపిక్‌లో నటిస్తున్నట్లు కొన్ని ఇమేజ్‌లు చేశారు. అప్పటి నుంచి ఈ వార్త ప్రచారమవుతోంది. ఇందులో నిజం లేదు' అని అన్నారు. ఇక 'వెపన్'లో సత్యరాజ్ యంగ్‌లుక్‌లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 68 ఏళ్లు. ఈ సినిమాలో ఏఐను ఉపయోగించి 28 ఏళ్ల వయసులో ఎలా ఉంటారో చూపించనున్నారు.

# రివ్యూ: 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'...

నటీనటులు: విష్వక్‌సేన్, అంజలి, నేహాశెట్టి, నాజర్, పి.సాయికుమార్, హైపర్ ఆది, పమ్మిసాయి, మధునందన్, ప్రవీణ్, గోపరాజు రమణ, పృథ్వీరాజ్, మయాంక్ పరాఖ్, ఆయేషా ఖాన్ (ప్రత్యేక గీతం) తదితరులు. ఛాయాగ్రహణం: అనిత్ మదాడి, సంగీతం: యువన్ శంకర్ రాజా, కూర్పు: నవీన్ నూలి, కళ: గాంధీ నడికుడికర్, నిర్మాణం: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, రచన, దర్శకత్వం: కృష్ణచైతన్య. నిర్మాణ సంస్థ: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, విడుదల: 31 మే 2024


కొన్ని నెలలుగా మూతపడిన థియేటర్ల తలుపులు మళ్లీ తెరచుకునేలా ఈ వారం మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అందులో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఒకటి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి రావడం... విష్వక్‌సేన్ కథానాయకుడిగా నటించిన సినిమా కావడంతో విడుదలకి ముందే సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. రచయిత కృష్ణచైతన్య దర్శకత్వం వహించడంతోపాటు... ప్రచార చిత్రాలూ ప్రేక్షకుల్ని ప్రత్యేకంగా ఆకర్షించాయి. మరి సినిమా ఎలా ఉందో తెలుసుకునే ముందు కథేమిటో చూద్దాం...

**కథేంటంటే?**

ఎదగడం మన హక్కు అని నమ్మిన ఓ యువకుడు లంకల రత్నాకర్ (విష్వక్ సేన్). తండ్రి చెప్పిన ఆ మాటని చిన్నప్పుడే బాగా ఒంటబట్టించుకుంటాడు. తనలోని మనిషిని పక్కనపెట్టి, ఎదుటివాళ్లని వాడుకోవడమే పనిగా పెట్టుకుంటాడు. చిన్నచిన్న దొంగతనాలు చేసే రత్నాకర్ ... స్థానిక ఎమ్మెల్యే దొరసామి (గోపరాజు రమణ)కి కుడిభుజంగా మారతాడు. దొరసామి, నానాజీల మధ్య నడుస్తున్న రాజకీయ వైరంలోకీ తలదూర్చుతాడు ఆ రాజకీయం అతన్ని ఎక్కడిదాకా తీసుకెళ్లింది? అతను కోరుకున్నట్టు ఎదిగాడా, లేదా? లంకల్లోని పగ అతన్ని ఎలా వెంటాడింది? బుజ్జి(నేహాశెట్టి), రత్నమాల (అంజలి)లతో రత్నాకర్‌కు ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే?**

గోదావరి నేపథ్యంలో సినిమా అనగానే పచ్చటి పల్లెసీమలు, ప్రశాంతమైన వాతావరణమే గుర్తొస్తుంది. ఇప్పటివరకు మన సినిమాల్లో ఎక్కువగా చూపించింది అదే. కృష్ణచైతన్య మాత్రం కాస్త భిన్నంగా ఎరుపెక్కిన గోదావరిని ఈ సినిమాలో చూపించారు (%ఊలిజితివీతి ఖళిఖీరిలి ఫ్త్రలిఖీరిలిగ%). అక్కడి రాజకీయాలు, ఆధిపత్య పోరు, లంక గ్రామాల్లోని పగ, ప్రతీకారాలతో ఓ యువకుడి ప్రయాణాన్ని ముడిపెడుతూ కథని మలిచారు. అక్కడక్కడా రంగస్థలం ఛాయలు కనిపించే ఈ కథ పరిధి గోదావరి అంతా విస్తృతంగానే వుంటుంది. ప్రతీ పాత్రకీ దానిదైన ఓ ప్రయాణంతో స్క్రిప్ట్‌ని రాసుకున్నాడు దర్శకుడు. కానీ విష్వక్‌సేన్, అంజలి పాత్రలు మినహా మిగతా ఏ పాత్రలూ ప్రభావం చూపించవు. గాఢత, భావోద్వేగాలే ఇలాంటి కథలకు బలం. కానీ ఇందులో చాలా సన్నివేశాలు మరీ ఎక్కువ నాటకీయతతో సాగడం.. ప్రతినాయకుడి పాత్రల్లో బలం లేకపోవడం.. కథానాయిక నేహాశెట్టి పాత్ర కూడా పెద్దగా ప్రభావం చూపించేలా లేకపోవడంతో ఆశించిన భావోద్వేగాలు పండలేదు మంచి విజువల్స్, సంగీతంతో కూడిన ఖరీదైన సన్నివేశాలు తెరపైన చప్పగా సాగిపోతూ ఉంటాయి. రాజకీయ క్రీడలో భాగంగా కథానాయకుడు వేసే ఎత్తులు పైఎత్తులు చాలానే ఉంటాయి. వాటిని మరింత ఉత్కంఠభరితంగా తెరకెక్కిస్తే బాగుండేది. ఇంత గాఢమైన కథని, నేపథ్యాన్ని ఆవిష్కరిస్తున్నపుడు ప్రతినాయకుల్ని మరీ అంత బలహీనంగా చూపించడం కథకు ఏమాత్రం అతకలేదు.





లంక గ్రామాల్లో కత్తి పట్టే సంప్రదాయంతో సన్నివేశాల్ని మొదలుపెట్టిన దర్శకుడు వేగంగానే కథా ప్రపంచంలోకి తీసుకెళ్లారు. కథానాయకుడిని మాస్‌గా ఆవిష్కరించిన తీరు, పోరాటాలు, అంజలి పాత్ర ప్రయాణం ప్రథమార్థానికి ఆకర్షణగా నిలుస్తాయి. కథానాయకుడి పాత్రలో మాస్ కోణం, అతని వ్యక్తిత్వం వరకూ సమస్యలేమీ లేకపోయినా... ఆ పాత్ర ఎదుగుదల చూపెట్టిన తీరే మరీ సినిమాటిక్‌గా అనిపిస్తుంది. ఓ ఎమ్మెల్యేని కిడ్నాప్ చేయడం, మరో ఎమ్మెల్యేని చంపి నదిలోకి విసిరేయడం వంటి సన్నివేశాలే అందుకు ఉదాహరణ. ద్వితీయార్థం సినిమాలో నదిలో సాగే ఓ సన్నివేశం బాగుంది. చివర్లో తండ్రీ, కూతుళ్ల బంధం నేపథ్యంలో భావోద్వేగాల్ని పండించే ప్రయత్నం చేసినా అదేమీ ప్రభావం చూపించలేదు.

**ఎవరెలా చేశారంటే?**

యువ నాయకుడు లంకల రత్నాకర్‌గా విష్వక్‌సేన్ తనదైన ముద్ర వేశాడు. తనలోని మాస్ కోణానికి తగిన శక్తివంతమైన పాత్ర ఇది. అందుకు తగ్గట్టుగానే హుషారుగా నటించాడు. పోరాటాలు, పాటలపైనా ప్రభావం చూపించారు. అంజలి పాత్ర అర్థవంతంగా ఉంటుంది. ఆ పాత్రపై ఆమె అంతే ప్రభావం చూపించారు. నేహాశెట్టి అందంగా కనిపించింది. కానీ ఆ పాత్ర ప్రయాణంలోనే కొన్ని సమస్యలున్నాయి. నాజర్, గోపరాజు రమణ, సాయికుమార్, ప్రవీణ్, పమ్మి సాయి, హైపర్ ఆది తదితరులు కీలకమైన పాత్రల్లో కనిపిస్తారు. గ్యాంగ్స్‌లో కనిపించే పాత్రలూ బలంగా గుర్తుండిపోయేలా ఉంటాయి. సాంకేతిక విభాగాలే ఈ సినిమాకి ప్రధాన బలం. కెమెరా విభాగం అత్యుత్తమ పనితీరుని ప్రదర్శించింది. 90వ దశకం నేపథ్యాన్ని ఆవిష్కరించిన తీరు ఆకట్టుకుంటుంది. ప్రతీ ఫ్రేమ్ విలువైనదిగా ఉంటుంది. యువన్ శంకర్ రాజా నేపథ్యసంగీతం మరో ఆకర్షణ ఈ సినిమాకి. చాలారోజుల తర్వాత తెలుగు సినిమాకు పని చేయడంతో ఈ సినిమాపై చాలా ప్రభావం చూపించారు. మోత మోగిపోద్ది, సుట్టంలా సూసి పాటలు, చిత్రీకరణ బాగున్నాయి. కళ, కూర్పు తదితర విభాగాల పనితీరు కూడా మెప్పిస్తుంది. రచయితగా కృష్ణచైతన్య ముద్ర ఈ సినిమాపై కనిపిస్తుంది కానీ, ఆయన రచన పరంగానే ఈ సినిమాకి చాలాచోట్ల లోటు చేశారు. తర్వాత ఏం జరుగుతుందనే ఆత్రుత, ఆసక్తిని రేకెత్తించే సన్నివేశాలు ఉంటే బాగుండేది. గోదావరిలో ఎరుపు, గోదావరి లంకల్లో ఏడుపు నాతోనే ఆగిపోవాలి... సహా చాలా సంభాషణలు గుర్తుండిపోతాయి. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

# యాక్షన్.. 'తుఫాన్'

ఇటీవలే 'లవ్‌గురు'తో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించారు విజయ్ ఆంటోని. ఇప్పుడాయన 'తుఫాన్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. విజయ్ మిల్టన్ తెరకెక్కించిన ఈ సినిమాని కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మించారు. ఈ చిత్రం జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో ఇటీవల ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ.. "ఇదొక మంచి యాక్షన్ ప్యాక్డ్ సినిమా. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుంది. దర్శకుడు విజయ్ దీన్ని ఎంతో చక్కగా తెరకెక్కించారు. ఇందులో సత్యరాజ్, శరత్ కుమార్, డాలీ ధనుంజయ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. తప్పకుండా దీన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నా" అన్నారు. "ఇది ఒక దీవిలో జరిగే కథతో రూపొందింది. ఒక అపరిచిత వ్యక్తి అపరిచిత సమాజంలోకి అడుగు పెట్టాక ఎలాంటి పరిణామాలు ఎదుర్కొన్నాడన్నది ఆసక్తికరం. ఈ చిత్రం కోసం మేము రెండేళ్లు కష్టపడ్డాం" అన్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. నిర్మాత ధనుంజయన్ మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో యాక్షన్‌తో పాటు అనుబంధాలు, భావోద్వేగాలు ఇలా అన్ని అంశాలున్నాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యశ్రీ, వంశీ నందిపాటి తదితరులు పాల్గొన్నారు.




# తెలుగులో కొత్త ఫార్ములాతో వస్తున్న చిత్రమిది

"గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' కుటుంబ ప్రేక్షకుల సినిమా. చిన్నపిల్లలతో కలిసి చూడొచ్చు. ఇబ్బందికర సన్నివేశాలు ఏమీ ఉండవు" అన్నారు కథానాయకుడు విష్వక్ సేన్. ఆయన.. నేహా శెట్టి, అంజలి నాయకానాయికలుగా కృష్ణచైతన్య తెరకెక్కించిన చిత్రమే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈరోజు విడుదలవుతోంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో విష్వక్ సేన్ మాట్లాడుతూ.. "ఈ చిత్రం చేస్తున్నప్పుడు ఇది యువతకి మాత్రమే నచ్చేలా ఉంటుంది అనుకున్నా. కానీ, సినిమా పూర్తయ్యి ఫైనల్ కాపీ చూసుకున్నాక నాకు దీని విలువ తెలిసింది. ఇది కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా. దీనికి సీక్వెల్ కూడా ఉంటుంది" అన్నారు. "గోదావరి ప్రాంతానికి చెందిన లంకల రత్న అనే ఒక పేద కుర్రాడు రాజకీయాల్ని వాడుకొని ఎలా ఎదిగాడన్నది ఈ చిత్ర కథ. తెలుగులో కొత్త ఫార్ములాతో వస్తున్న చిత్రమిది" అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ.



# ట్విస్ట్‌లు.. మలుపులు ప్రేక్షకుల్ని కూర్చోబెడతాయి

"భయం, అత్యాశ, కుట్ర.. అనే లక్షణాలు కొందరు మనుషుల్ని ఎలాంటి పరిస్థితుల వైపు తీసుకెళ్లాయనే ఆసక్తికర అంశంతో 'గం.. గం.. గణేశా' తెరకెక్కించాం. ఇందులో ఆనంద్ పాత్ర చాలా కొత్తగా ఉంటుంది" అన్నారు దర్శకుడు ఉదయ్ బొమ్మిశెట్టి. ఆయన దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన ఈ సినిమాని కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఈరోజు విడుదలవుతున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు ఉదయ్.



"గణేష్ నవరాత్రుల సమయంలో జరిగే కథ ఇది. ఓ వినాయకుడి విగ్రహం చుట్టూ తిరిగే కథగా ఉంటుంది. సినిమాలో ఆ విగ్రహం సంపాదించేందుకు చాలా మంది ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలో హీరోకి ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయన్నది ఆసక్తికరం. ఈ చిత్రంలో హీరోతో పాటు మిగతా అన్ని పాత్రలూ గ్రే షేడ్స్‌లోనే ఉంటాయి. ఒక హీరోయిన్ మాత్రమే మంచి వ్యక్తిగా కనిపిస్తుంది. ఆనంద్ దీంట్లో దొంగగా ఎనర్జిటిక్ పాత్రలో కనిపిస్తాడు. తనిలాంటి పాత్ర మునుపెన్నడూ చేయలేదు. ఈ కథలో ప్రత్యేకంగా ప్రేమకథ అంటూ ఏమీ ఉండదు. నాయికలిద్దరూ కథలో భాగంగానే వస్తారు".

"ఈ చిత్రంలో స్క్రీన్‌ప్లే చాలా ఆకట్టుకుంటుంది. దీంట్లోని ట్విస్ట్‌లు, మలుపులు ప్రేక్షకుల్ని ఆద్యంతం సీటు అంచున కూర్చోబెడతాయి. ఈ చిత్రాన్ని రెండేళ్ల తర్వాత తెరపైకి తీసుకొచ్చినా అంతే కొత్తగా ఉంటుంది. అలాంటి స్క్రీన్‌ప్లే దీనికి కుదిరింది. ఈ సినిమా ఆనంద్‌కు సవాల్‌గా నిలిచింది. ఎందుకంటే 'బేబీ'తో సమాంతరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. అందులో తన పాత్ర భావోద్వేగభరితంగా ఉంటుంది. ఇందులో తనది ఎనర్జిటిక్‌గా కనిపించే కామెడీ పాత్ర. కాబట్టి ఆ పాత్రలో నుంచి ఈ పాత్రలోకి మారడానికి ఆనంద్‌కు సవాల్‌గా ఉండేది".

"పూరి జగన్నాథ్ స్ఫూర్తితో దర్శకుడిగా మారాలని నిర్ణయించుకున్నా. డిగ్రీ పూర్తి చేయగానే ఇండస్ట్రీలోకి వచ్చేశా. రచయిత విజయేంద్రప్రసాద్ వద్ద పని చేశా. ఆయన 'గం.. గం.. గణేశా' కథ విని చాలా ఎంజాయ్ చేశారు. హిట్టు కొడుతున్నావని ఆశీర్వదించారు. నాకు రాజమౌళి చిత్రాల్లోని డ్రామా బాగా ఇష్టం. అలాంటి డ్రామాతో మంచి యాక్షన్ సినిమా చేయాలని ఉంది. నా తదుపరి చిత్రం అలాంటి యాక్షన్ డ్రామా కథతోనే ఉంటుంది".

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com